




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

బుధవారం,
ఫిబ్రవరి 25, 2026

సంపుటి : 10 | సంచిక :14 | రంగారెడ్డి | ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ | పేజీలు 8 | వెల 4/-


# ఆ వెయ్యి కోట్లు ఎక్కడ్నించి తెచ్చావు?

- ఆదిలాబాద్ జైలులో బాల్క సుమన్ ను పరామర్శించిన కేటీఆర్
- గాంధీ కుటుంబానికి వేల కోట్లు పంపుతున్నారని రేవంత్ సర్కార్‌పై ఆరోపణ
- ఆ వెయ్యి కోట్లు నీ అయ్యా సొమ్మా అని ముఖ్యమంత్రిని ప్రశ్నించిన వైనం
- రైతు బంధు, రుణమాఫీపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శ
- పాలనను వదిలేసి దోపిడీకే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోందని ధ్వజం
- సీఎం అవినీతిపై కేంద్ర దర్యాప్తు సంస్థలు ఎందుకు మౌనంగా ఉన్నాయని నిలదీత





# దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం...

- ఆంధ్రప్రదేశ్‌లో కొత్తగా సైన్స్, టెక్నాలజీ, ఇన్నోవేషన్ శాఖ ఏర్పాటుకు కేబినెట్ ఆమోదం
- ధృవీకరణ పత్రాలున్న దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణానికి గ్రీన్ సిగ్నల్
- విశాఖలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు మంత్రిమండలి ఆమోదం
- రాష్ట్రవ్యాప్తంగా పలు పర్యాటక, పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులకు పచ్చజెండా
- కల్తీ పాలు, డయేరియా ఘటనలపై సీఎం సీరియస్.. కఠిన చర్యలకు ఆదేశం
- రూ.456 కోట్లతో వెలిగొండ ఫీడర్ కెనాల్ పనులకు శంకుస్థాపన
- గత ప్రభుత్వం అసంపూర్తిగా వదిలేసిన ప్రాజెక్టు పనుల ప్రారంభం
- మార్కాపురం పట్టణంలో ప్రజావేదిక సభలో పాల్గొననున్న సీఎం

ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సైన్స్, టెక్నాలజీ, ఆవిష్కరణల రంగాలను ప్రోత్సహించే దిశగా ప్రభుత్వం కీలక అడుగు వేసింది. ముఖ్యమంత్రి చంద్రబాబు అధ్యక్షతన సచివాలయంలో మంగళవారం జరిగిన మంత్రివర్గ సమావేశంలో 'సైన్స్, టెక్నాలజీ అండ్ ఇన్నోవేషన్' పేరిట కొత్త శాఖను ఏర్పాటు చేసే ప్రతిపాదనకు ఆమోదముద్ర వేశారు. రాష్ట్రంలో శాస్త్ర, సాంకేతిక రంగాల్లో పాలనా సౌలభ్యం పెంచి, అభివృద్ధిని వేగవంతం చేయడమే లక్ష్యంగా ఈ నిర్ణయం తీసుకున్నారు.

మిగతా 2లో



10లో

# మావోయిజం ఎప్పటికీ ముగియదు

- ప్రపంచ వ్యాప్తంగా అభివృద్ధి చెందుతూనే ఉంటుంది
- సాయుధ పోరాటం ముగిసిందని కూడా చెప్పలేం..
- లొంగుబాటు అనంతరం మీడియాతో దేవ్‌జీ, మల్లా రాజిరెడ్డి
- మా సిద్ధాంతాల స్ఫూర్తితో త్వరలో రాజకీయాల్లోకి వస్తాం
- చట్టబద్ధంగా సమస్యలపై పోరు కొనసాగిస్తాం



# ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..

- ప్రభుత్వ జూనియర్ కాలేజీల్లో ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామన్న మంత్రి
- ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దుతామని హామీ



# మేం తట్టి లేపితేనే రివ్యూలా?.. రేవంత్ సర్కార్‌పై హరీశ్ రావు నిప్పులు

2లో

- బీఆర్ఎస్ హయాంలో దేవాదుల పనులు 90 శాతం పూర్తయ్యాయన్న హరీశ్
- రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం రేవంత్ ఫ్యూచర్ సిటీ కలలు కంటున్నారని వ్యాఖ్య
- ప్రభుత్వంపై రాజీ లేని పోరాటం చేస్తామని హెచ్చరిక

# రష్యా Su-57 ఫైటర్ జెట్ కొనుగోలుకు భారత్ ఆసక్తి..

- రష్యన్ సూ-57 యుద్ధ విమానాల కొనుగోలుకు భారత్ ఆసక్తి..
- భవిష్యత్ ఘర్షణల్లో 5వ తరం యుద్ధ విమానాలు కీలకం..



# కొత్త ఆరోగ్య, ప్రమాద బీమా పథకాలకు కేబినెట్ ఆమోదం

- 60 ఏళ్లలోపు ఉద్యోగి సహజ మరణానికి రూ.10 లక్షల అదనపు సాయం
- క్యాష్‌లెస్ వైద్యం కోసం డిజిటల్ హెల్త్ కార్డుల జారీ
- జీతంలో 1.5 శాతం కంట్రిబ్యూషన్‌తో కొత్త హెల్త్ స్కీమ్ అమలు


వార్త మిర్రర్
తెలుగు దినపత్రిక

## విలేకరులు కావలెను

వార్త మిర్రర్ తెలుగు డిజిటల్ దినపత్రికలో పని చేయడానికి ఆసక్తి ఉన్న విలేకరులకు ఇదే మా ఆహ్వానం... ప్రజా సమస్యలను వార్తలుగా మలిచే ఆసక్తి ఉన్న ప్రతి ఒక్కరికి వార్త మిర్రర్ మండల, నియోజకవర్గ, జిల్లా కేంద్రాల వారిగా విలేకరులుగా పని చేయడానికి అవకాశాన్ని కల్పిస్తుంది. వార్త మిర్రర్ డిజిటల్ దిన పత్రిక కల్పించే ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని విలేకరులుగా మీ ప్రాంత ప్రజా సమస్యలపై ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను ప్రశ్నించండి... ప్రజా సమస్యల పరిష్కారానికై బాధ్యతా గలిగిన జర్నలిస్టులుగా కృషి చేయండి

::: వివరాల కోసం సంప్రదించండి

గణేష్ సాగర్ నెట్వర్క్ ఇంచార్జ్ 9908710655

# మావోయిజం ఎప్పటికీ ముగియదు

హైదరాబాద్: మావోయిజం ఎప్పటికీ అంతం కాదని మంగళవారం లొంగిపోయిన మావోయిస్టులు అన్నారు. తాము అనారోగ్య కారణాలతోనే అజ్ఞాతాన్ని వీడి బయటికి వచ్చామని చెప్పారు. రాజకీయాల్లోకి వచ్చి చట్టబద్ధంగా ప్రజా సమస్యలపై పోరాడతామని ప్రకటించారు. డీజీపీ శివధర్‌రెడ్డి ఎదుట లొంగిపోయిన అనంతరం తిప్పిరి తిరుపతి, మల్లా రాజిరెడ్డిలు మీడియాతో మాట్లాడారు. మీడియా అడిగే అన్ని ప్రశ్నలకు మరోసారి సుదీర్ఘంగా సమాధానమిస్తామని చెప్పారు. ఇప్పుడు వెంటనే చేసే వ్యాఖ్యానాలు అనవసరమైన చర్చకు దారితీసే అవకాశం ఉందన్నారు. నేను అనారోగ్య కారణాలతో అజ్ఞాతం వీడి బహిరంగ జీవితంలోకి రావాలని నిర్ణయం తీసుకున్నా. వ్యక్తిగత జీవితాన్ని కొనసాగించడం కోసం మాత్రం కాదు. ప్రజల సమస్యలపై చట్టబద్ధ పద్ధతుల్లో, లీగల్ ఫ్రేమ్ వర్క్‌లో పని చేయాలని నిర్ణయించుకున్నా. అంటే రాజకీయ జీవితాన్ని కొనసాగిస్తానని అర్థం. రాజకీయాల్లో ప్రవేశించి ప్రజా సమస్యలపై పోరాడాలని భావిస్తున్నా. దశాబ్దాల తరబడి నేను నమ్మిన సిద్ధాంతాన్నే మార్గదర్శకంగా తీసుకుని పనిచేస్తా. ప్రస్తుతం మీడియా అడిగే అన్ని ప్రశ్నలకు సమాధానం చెప్పే పరిస్థితిలో లేను. ఏది మాట్లాడినా అపార్థాలకు దారి తీసే ప్రమాదం ఉంది. అది నా రాజకీయ భవిష్యత్తుకు సమస్య కాకూడదని భావిస్తున్నా. మరోసారి మిమ్మల్ని (మీడియాను) కలిసి అన్ని వివరాలు వెల్లడిస్తా..'అని తిరుపతి అలియాస్ దేవ్‌జీ చెప్పారు. ఎల్లా రాజిరెడ్డి మాట్లాడుతూ.. 'మావోయిజం ఎప్పుడూ ముగియదు. ప్రపంచ వ్యాప్తంగా అది అభివృద్ధి చెందుతూనే



ఉంటుంది. సాయుధ పోరాటం ముగిసిందని చెప్పలేము. ప్రజాస్వామ్య పద్ధతిలో, చట్టపరిధిలో పని చేయాలని ఆలోచిస్తున్నాం. ఇన్నాళ్ల ఉద్యమంలో పొందిన అవగాహనతోనే ముందుకు వెళతాం. అవకాశాల మేరకు ప్రజల పోరాటాల వెనుక నిలబడతాం. కొన్ని సమస్యలు ఉన్నాయి. వాటిపై ప్రభుత్వంతో చర్చిస్తాం...'అని పేర్కొన్నారు. ములుగు జిల్లా తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన బడే చొక్కారావు అలియాస్ దామోదర్ 1996లో 10వ తరగతి చదువుతున్న సమయంలోనే ఆర్ఎస్‌యూలో చేరారు. 1998 డిసెంబర్‌లో తన సమీప బంధువు బడే నాగేశ్వర్‌రావు అలియాస్ ప్రభాకర్ ప్రోద్బలంతో పీపుల్స్‌వార్ గ్రూప్‌లో చేరి అజ్ఞాతంలోకి వెళ్లారు. దామోదర్ ఏటూరునాగారం మహాదేవపూర్ ప్రాంత మహిళా దళం, కొత్తగూడెం పాల్వంచ ఏరియా కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2000లో ఏటూరునాగారం దళంలో డిప్యూటీ కమాండర్‌గా పదోన్నతి పొందారు. 2019లో తెలంగాణ రాష్ట్ర కమిటీ సైనిక వ్యవహారాల ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. 2025 జనవరిలో టీఎస్‌సీ కార్యదర్శిగా పదోన్నతి పొంది అదే హోదాలో లొంగిపోయారు. 2001లో ఏటూరునాగారం దళంలో సభ్యురాలైన ఎట్టి నర్సమ్మ ఎఅలియాస్ సబితను వివాహం చేసుకున్నారు. 2012లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతి చెందగా.. 2016 అక్టోబర్‌లో చర్ల కమిటీలో పనిచేస్తున్న మడకం కోసి అలియాస్ రజితను వివాహం చేసుకున్నారు. 2022లో తెలంగాణ పోలీసులు ఈమెను అరెస్టు చేయగా ప్రస్తుతం జైల్లో ఉన్నారు. ఏపీలోని గుంటూరు జిల్లా కాకుమాను మండలం వల్లూరుకు చెందిన నూనె నర్సింహారెడ్డి నాగార్జున విశ్వవిద్యాలయంలో ఎల్‌ఎల్‌బీ చదువుతున్న సమయంలో రిటైర్డ్ లెక్చరర్ జంధ్యాల రవీంద్రనాథ్ నాయకత్వంలో 1987లో ఆర్ఎస్‌యూలో చేరారు. 1990లో దుర్గి దళానికి ఇన్‌చార్జిగా నియమితులయ్యారు. 1993లో కమాండర్‌గా, 1995లో ఏపీ సౌత్ కోస్టల్ బెల్ట్ కమిటీలో, 1998 నుంచి 2001 వరకు డివిజనల్ కమిటీ సభ్యుడిగా పనిచేశారు. 2002లో విజయవాడలో పోలీసులు అరెస్టు చేయగా 2004లో విడుదలయ్యారు. 2005లో ఏఓబీఎస్‌జెడ్‌సీకి బదిలీ అయ్యారు. 2010లో మళ్లీ అరెస్టయి 2014లో విడుదలయ్యారు. 2020లో డీకేఎస్‌జెడ్‌సీ బెటాలియన్ పొలిటికల్ ఎడ్యుకేషన్ అడ్వైజర్‌గా పనిచేశారు.

## మానసిక ఒత్తిడి లేకుండా ఇంటర్మీడియట్ పరీక్షల్లో పాల్గొనాలి

### మీరు కష్టపడి చదివిన దాన్ని నమ్మండి- ప్రశాంతంగా పరీక్షల్లో పాల్గొనండి

### మీ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది ఆల్ ద బెస్ట్

### ::: సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా నేడు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక ఆల్ ది బెస్ట్ అని తెలిపారు ఆర్ ఎస్ కె ఫౌండేషన్ అధినేత, సామాజికవేత్త డాక్టర్ ర్యాకల శ్రీనివాస్ వారు విద్యార్థులకు సూచనలు ఇస్తూ ఒత్తిడి లేకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో చదివిన అంశాలను ప్రశాంతంగా స్పష్టంగా రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ ప్రతి ప్రశ్నను జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో మీరు కష్టపడి చదివిన దాన్ని నమ్మండి, ప్రశాంతంగా పరీక్షలు రాయండి పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోండి, ఆఖరి నిమిషంలో కొత్త విషయాలు చదవడం మానేసి రివిజన్ పై దృష్టి పెట్టండి, ఈ పరీక్షా సమయంలో తగినంత నిద్ర, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. మీ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని విద్యార్థిని విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు

## మీరు కష్టపడి చదివిన దాన్ని నమ్మండి ప్రశాంతంగా పరీక్షల్లో పాల్గొనండి

### మీ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుంది ఆల్ ద బెస్ట్

### ::: స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధి : తెలంగాణ వ్యాప్తంగా నేడు ఇంటర్మీడియట్ పరీక్షలకు హాజరవుతున్న విద్యార్థులందరికీ హృదయపూర్వక ఆల్ ది బెస్ట్ అని తెలిపారు స్ఫూర్తి విద్యాసంస్థల చైర్మన్ రాపర్తి సురేష్ గౌడ్ వారు విద్యార్థులకు సూచనలు ఇస్తూ..! ఒత్తిడి లేకుండా పూర్తి ఆత్మవిశ్వాసంతో చదివిన అంశాలను ప్రశాంతంగా స్పష్టంగా రాసి అత్యుత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. సమయపాలన పాటిస్తూ ప్రతి ప్రశ్నను జాగ్రత్తగా చదివి సమాధానాలు రాయాలని తెలిపారు. ఆత్మవిశ్వాసంతో మీరు కష్టపడి చదివిన దాన్ని నమ్మండి, ప్రశాంతంగా పరీక్షలు రాయండి పరీక్షా కేంద్రానికి సమయానికి చేరుకోండి, ఆఖరి నిమిషంలో కొత్త విషయాలు చదవడం మానేసి రివిజన్ పై దృష్టి పెట్టండి, ఈ పరీక్షా సమయంలో తగినంత నిద్ర, మంచి ఆహారం తీసుకోవడం చాలా ముఖ్యం అన్నారు. మీ కష్టానికి తగ్గ ఫలితం దక్కుతుందని విద్యార్థిని విద్యార్థులందరికీ ఆల్ ది బెస్ట్ తెలిపారు

## ప్రైవేటుకు దీటుగా ప్రభుత్వ కాలేజీలు..



రాష్ట్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో ఉన్న ఖాళీలను యుద్ధప్రాతిపదికన భర్తీ చేస్తామని, ప్రైవేటు కాలేజీలకు ధీటుగా వాటిని తీర్చిదిద్దుతామని విద్యా, ఐటీ శాఖల మంత్రి నారా లోకేశ్ స్పష్టం చేశారు. ఇవాళ శాసనమండలిలో అనంతపురం జిల్లాలో ప్రభుత్వ జూనియర్ కళాశాలల మంజూరుపై సభ్యుడు ఏ. శివరామిరెడ్డి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. కూటమి ప్రభుత్వంలో విద్యావ్యవస్థ బలోపేతానికి కట్టుబడి ఉన్నామని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి లోకేశ్ మాట్లాడుతూ... ఉమ్మడి అనంతపురం జిల్లాలో కొత్తగా 9 ప్రభుత్వ జూనియర్ కళాశాలలను మంజూరు చేసినట్టు చెప్పారు. వీటిలో అన్నింటికీ బోధన సిబ్బంది, 5 కళాశాలలకు బోధనేతర సిబ్బంది పోస్టులను కూడా మంజూరు చేశామని వివరించారు. అయితే, గత వైసీపీ ప్రభుత్వ హయాంలో విద్యాశాఖ తీవ్ర నిర్లక్ష్యానికి గురైందని ఆయన విమర్శించారు. "నేను విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించినప్పుడు, ప్రభుత్వ పాఠశాలలు, జూనియర్ కాలేజీల్లో ఎంతమంది విద్యార్థులు ఉన్నారో, ఏ ఉపాధ్యాయుడు ఎక్కడ పనిచేస్తున్నారో కూడా సరైన డేటా లేదు. ఆ సమాచారాన్ని సేకరించడానికే నాకు 20 నెలల సమయం పట్టింది" అని లోకేశ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ జూనియర్ కాలేజీల అభివృద్ధికి తమ ప్రభుత్వం సమగ్ర ప్రణాళికతో ముందుకెళ్తోందని మంత్రి తెలిపారు. "ప్రైవేటు కాలేజీలకు దీటుగా ప్రభుత్వ కాలేజీలను తీర్చిదిద్దడంలో ఎలాంటి సందేహం లేదు. ఇందుకు అవసరమైన అధ్యాపకులను నియమిస్తాం. ల్యాబ్‌లు ఏర్పాటు చేస్తాం. పోటీ పరీక్షలకు అవసరమైన మెటీరియల్ కూడా అందిస్తాం" అని ఆయన హామీ ఇచ్చారు. అలాగే ఇంటర్మీడియట్ విద్యలో మధ్యాహ్న భోజన పథకాన్ని తిరిగి ప్రారంభించామని, విద్యార్థులకు అవసరమైన పాఠ్యపుస్తకాలను ఉచితంగా అందిస్తున్నామని లోకేశ్ పేర్కొన్నారు. జూనియర్ కాలేజీల్లో ఖాళీల భర్తీ ప్రక్రియను అత్యంత వేగంగా పూర్తి చేసేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామని ఆయన మండలికి హామీ ఇచ్చారు.

## మేం తట్టి లేపితేనే రివ్యూలా?.. రేవంత్ సర్కార్‌పై హరీశ రావు నిప్పులు

తెలంగాణ రాజకీయాల్లో అధికార, ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం మరోసారి తారాస్థాయికి చేరింది. ఈరోజు వరంగల్ పర్యటనకు వచ్చిన మాజీ మంత్రి, బీఆర్ఎస్ కీలక నేత హరీశ్ రావు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లక్ష్యంగా తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ముఖ్యంగా వరంగల్‌లో నిర్మాణంలో ఉన్న 24 అంతస్తుల సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనుల జాప్యంపై ఆయన నిప్పులు చెరిగారు. "మేము క్షేత్రస్థాయికి వచ్చి తట్టి లేపితేనే ముఖ్యమంత్రి నిద్ర లేస్తున్నారని... మేము ప్రాజెక్టులను విజిట్ చేసిన వెంటనే ఆయన రివ్యూలు నిర్వహిస్తున్నారు" అంటూ ఎద్దేవా చేశారు. దేవాదుల ప్రాజెక్టు విషయంలో కాంగ్రెస్ ప్రభుత్వం అనుసరిస్తున్న తీరును హరీశ్ రావు ఎండగట్టారు. తమ ప్రభుత్వ హయాంలోనే 90 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన 10 శాతం పనులను పూర్తి చేయడంలో ఈ ప్రభుత్వం ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా, ఒక్క ఎకరా భూమిని కూడా సేకరించలేదని, కొత్తగా ఒక్క ఎకరాకు కూడా సాగునీరు అందించలేదని విమర్శించారు. దేవాదుల తమకు మొదటి ప్రాధాన్యత అని చెబుతున్న మాటలకు, క్షేత్రస్థాయిలో జరుగుతున్న పనులకు పొంతన లేదని, కేవలం డెడ్ లైన్లు మార్చుకుంటూ కాలయాపన చేస్తున్నారని మండిపడ్డారు. ఎదల ఆరోగ్యం కోసం కేసీఆర్ 'హెల్త్ సిటీ' నిర్మిస్తే, రేవంత్ రెడ్డి మాత్రం రియల్ ఎస్టేట్ వ్యాపారం కోసం 'ఫ్యూచర్ సిటీ' కలలు కంటున్నారని హరీశ్ రావు విమర్శించారు. కేసీఆర్‌కు పేరు వస్తుందనే అక్కసుతోనే వరంగల్ సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి పనులను అటకెక్కించారని ఆరోపించారు. వరంగల్ ఎంజీఎం ఆసుపత్రి పరిస్థితి దయనీయంగా మారిందని, ఏడాదిన్నరగా గుండె ఆపరేషన్లు ఆగిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో తాము ఏర్పాటు చేసిన మూడు ఆక్సిజన్ ప్లాంట్లలో ప్రస్తుతం ఒక్కటి కూడా పనిచేయకపోవడం ఈ ప్రభుత్వ నేరపూరిత నిర్లక్ష్యానికి నిదర్శనమని ధ్వజమెత్తారు. పాలనలో విఫలమైన ప్రభుత్వంపై ఇకనుంచి రాజీలేని పోరాటం చేస్తామని హరీశ్ రావు స్పష్టం చేశారు. "రెండేళ్లు ఓపిక పట్టాం.. ఇక గల్లా పట్టి అడుగుతాం" అంటూ ఘాటు హెచ్చరికలు జారీ చేశారు. అసెంబ్లీలో కెమెరాలు తిప్పకుండా, మైకులు కట్ చేయకుండా తమతో చర్చించే దమ్ము ముఖ్యమంత్రికి ఉందా అని సవాల్ విసిరారు.





కొల్లాపూర్ మండలం మహమ్మదాపూర్ గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల గృహప్రవేశానికి మంత్రి జూపల్లి కృష్ణారావు హాజరైయ్యారు. ప్రతి ఇంటివద్ద ఆయనకు ఘనంగా హారితులిచ్చి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమం లో సర్పంచ్ సుగుణమ్మ, మాజీ సర్పంచ్ జయరాములు సాగర్, వనపర్తి జిల్లా గ్రంథాలయ చైర్మన్ గోవర్ధన్ సాగర్, ఉప సర్పంచ్ శ్యామ్, హేమవర్ధన్ తదితరులు పాల్గొన్నారు

## దివ్యాంగులకు ఉచిత బస్సు ప్రయాణం...

ఈ సమావేశంలో మొత్తం 55 అజెండా అంశాలపై చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. వీటిలో ముఖ్యంగా, ధృవీకరణ పత్రాలు కలిగిన దివ్యాంగులకు ఆర్టీసీ బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించేందుకు కేబినెట్ ఏకగ్రీవంగా ఆమోదం తెలిపింది. పారిశ్రామికంగా రాష్ట్రాన్ని ముందుకు నడిపే క్రమంలో విశాఖపట్నంలో రూ. 2,387 కోట్లతో సెమీకండక్టర్ పరిశ్రమ ఏర్పాటుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. అదేవిధంగా, విశాఖపట్నం, కాకినాడ, రాజమండ్రి, చీరాల, తిరుపతి, సత్యసాయి జిల్లాల్లో పర్యాటక ప్రాజెక్టులతో పాటు సౌర, పవన, హైబ్రిడ్ ఇంధన ప్రాజెక్టులకు కూడా మంత్రి మండలి ఆమోదం తెలిపింది.దరాష్ట్ర పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) తీసుకున్న నిర్ణయాలను కూడా కేబినెట్ ధృవీకరించింది. కొల్లేరు అభయారణ్య సరిహద్దుల ఖరారుకు సంబంధించి కేంద్రానికి పంపాల్సిన ప్రతిపాదనలకు ఆమోదం తెలిపారు. అలాగే, ఎన్టీఆర్ భరోసా సామాజిక భద్రతా పింఛన్లను ఈ నెల 28న పంపిణీ చేయాలని నిర్ణయించారు. ఆ రోజు అసెంబ్లీకి సెలవు ప్రకటించాలని కూడా తీర్మానించారు. సమావేశం సందర్భంగా రాజమండ్రిలో కల్తీ పాల ఘటన, శ్రీకాకుళంలో డయేరియా కేసులు ప్రబలడంపై ముఖ్యమంత్రి చంద్రబాబు తీవ్రంగా స్పందించారు. ప్రజారోగ్యంతో చెలగాటమాడే వారిపై కఠిన చర్యలు



తీసుకోవాలని, ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. మరో ఆసక్తికర అంశంగా, అసెంబ్లీలో ఎమ్మెల్యేలు, మంత్రుల ప్రసంగాలను కృత్రిమ మేధ (ఏఐ) సహాయంతో విశ్లేషిస్తున్నట్లు ఆయన వెల్లడించారు. వ్యవసాయ రంగంలో సాధించిన ప్రగతిపై చర్చకు మంత్రులు పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని కూడా సూచించారు. తాజా నిర్ణయాలతో రాష్ట్ర అభివృద్ధి మరింత వేగవంతం అవుతుందని అధికార వర్గాలు భావిస్తున్నాయి. నూతనంగా ఏర్పడిన మార్కాపురం జిల్లాలో ముఖ్యమంత్రి చంద్రబాబు బుధవారం పర్యటించనున్నారు. మార్కాపురం జిల్లా ఏర్పాటు తర్వాత ఇదే ఆయన తొలి పర్యటన కావడం ప్రాధాన్యత సంతరించుకుంది. ఈ పర్యటనలో భాగంగా, పశ్చిమ ప్రకాశం ప్రజల దశాబ్దాల కలను సాకారం చేసే వెలిగొండ ప్రాజెక్టు అసంపూర్తి పనులను పూర్తి చేసే దిశగా కీలక ముందడుగు వేయనున్నారు. రూ.456 కోట్ల వ్యయంతో చేపట్టనున్న ఫీడర్ కెనాల్ పనులకు ఆయన శంకుస్థాపన చేస్తారు. ముఖ్యమంత్రి పర్యటన వివరాల ప్రకారం, బుధవారం ఉదయం అసెంబ్లీ సమావేశాల్లో పాల్గొన్న అనంతరం మధ్యాహ్నం 12 గంటలకు అమరావతి నుంచి బయలుదేరుతారు. 12:40 గంటలకు మార్కాపురం జిల్లా గంటావానిపాలెం చేరుకుని, 12:50 గంటలకు వెలిగొండ ప్రాజెక్టు ఫీడర్ కెనాల్ పనులకు భూమి పూజ చేసి శంకుస్థాపన చేస్తారు. అనంతరం ప్రాజెక్టు పనుల పురోగతిని పరిశీలిస్తారు. అక్కడి నుంచి బయలుదేరి మధ్యాహ్నం 2:10 గంటలకు మార్కాపురం పట్టణానికి చేరుకుంటారు. 2:30 గంటలకు తర్లుపాడు రోడ్డులో ఏర్పాటు చేసిన 'ప్రజావేదిక' బహిరంగ సభలో పాల్గొని ప్రజలను ఉద్దేశించి ప్రసంగిస్తారు. సాయంత్రం 5:20 గంటలకు తిరిగి అమరావతికి పయనమవుతారు. మార్కాపురం కేంద్రంగా కొత్త జిల్లా ఏర్పాటు చేయాలనేది ఆ ప్రాంత ప్రజల చిరకాల వాంఛ. ఎన్నికల ముందు ఇచ్చిన హామీకి కట్టుబడి, టీడీపీ ప్రభుత్వం జనవరిలో మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేస్తూ గెజిట్ విడుదల చేసింది. మరోవైపు, గత వైసీపీ ప్రభుత్వం వెలిగొండ ప్రాజెక్టులో కీలకమైన కెనాల్స్, ఫీడర్ కెనాల్ లైనింగ్, రిటైనింగ్ వాల్, జంట సొరంగాల పనులు పూర్తి చేయకుండా, నిర్వాసితులకు పునరావాసం కల్పించ కుండానే ప్రాజెక్టును జాతికి అంకితం చేసినట్లు ప్రకటించింది.

## గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని నేనెప్పుడూ చెప్పలేదు

తిరుమల లడ్డూ ప్రసాదం తయారీలో వాడిన నెయ్యి కల్తీ వ్యవహారంలో గత ప్రభుత్వ అధినేత తప్పు చేశారని తాను ఎప్పుడూ నిందించలేదని ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆనాడు నియమితులైన టీటీడీ పాలకమండలిదే పూర్తి బాధ్యత అని పేర్కొన్నారు. అసెంబ్లీలో ఈ అంశంపై జరిగిన చర్చలో ఆయన మాట్లాడుతూ, దోషులను వెనకేసుకు రాకుండా, చట్ట ప్రకారం విచారణకు సహకరించాలని సూచించారు. ఈ వ్యవహారంపై సీఎం చంద్రబాబు ఎన్డీఏ సమావేశంలో నేషనల్ డైరీ డెవలప్‌మెంట్ బోర్డు (ఎన్డీడీబీ) నివేదికను ప్రస్తావించిన తర్వాతే తనకు పూర్తి వివరాలు తెలిశాయన్నారు. సీబీఐ నేతృత్వంలోని ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) నివేదికలోని అంశాలను పవన్ కల్యాణ్ సభలో వివరించారు. లడ్డూల కోసం వినియోగించిన 68 లక్షల కిలోల నెయ్యిలో పాల చుక్క కూడా లేదని, పామాయిల్, ప్రమాదకర రసాయనాలతో దాన్ని తయారు చేశారని సిట్ తేల్చి చెప్పిందన్నారు.

## పసిపను హత్య చేసిన పెత్తందారులను వెంటనే అరెస్టు చెయ్యాలి

## అచంపేట నియోజకవర్గ టిడిపి నాయకులు కలకొండ విజయ్ కుమార్



వంగూర్ వార్త మిర్రర్ ప్రతినిధి

నాగర్ కర్నూల్ జిల్లా కుమ్మర గ్రామంలో ఈ నెల18న జరిగిన మల్లికార్జున స్వామి బ్రహ్మోత్సవాల సందర్భంగా, రజక కుటుంబం,స్వామివారి దర్శనం కోసం టికెట్టు లేకుండా గుడిలోకి ప్రవేశించారని, గ్రామ సర్పంచి అగ్రకుల రెడ్లు, రజకులను బూతులు తిడుతూ, విచక్షణ రహితంగా ప్రవర్తించి రజకులపై దాడి చేసి, అసభ్య పదజాలం తో దూషించడం, రెండు నెలల పసిపాపని అని కూడా చూడకుండా అధికార అహంకారం తో అతి కిరతకంగా తన్ని, కింద పడేసి పసిపాప ప్రాణానికి అని కలిగించడం అగ్రకుల రెడ్ల అహంకారానికి నిదర్శనం ఈ ఊరిలో ప్రజా ప్రతినిధి మేమే అనే అహంకారంతో అత్యంత వెనుకబడిన బిడ్డల పైన దాడులు చేస్తూ, పసిబిడ్డల ప్రాణాలు తీయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నాం అచంపేట నియోజకవర్గ టీడీపీ నాయకులు విజయ్ కుమార్ మాట్లాడుతూ. పండుగలు, ఉత్సవాల్లో కుల దురహంకారంతో ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించడం మంచి పద్దతి కాదు , దేవుడి దగ్గర అందరు సమానమే అని అన్నారు . దేవుని దగ్గరికి వెళ్లడానికి 100 రూపాయలు ఫీజు ఎందుకు చెల్లించాలని ప్రశ్నించిన పాపానికి, చితకబాదడం దారుణమన్నారు.కాళ్లు మొక్కడానికి ప్రయత్నించినా కనికరించలేదని తెలిపారు. చివరకు రెండు నెలల చిన్నారిని వారి కాళ్ళ వద్ద ఉంచి పాపను చూసి కనికరించమని అడిగితే చిన్నారిని కాలితో తన్నాడాన్ని నేను తీవ్రంగా కండిస్తున్న అని తెలిపారు .'ఏ మాత్రం జాలిచూపకుండా కులదురహంకారానికి నిదర్శనమని ఆగ్రహం వ్యక్తం చేశారు.ఒక తెలంగాణ బిసి బిడ్డగా ఆ కుటుంబనికి అన్యాయం చేసిన వ్యక్తుల అందరి మీద తక్షణమే చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్న ఈ ఘటన సభ్య సమాజం సిగ్గుతో తలదించుకునే విధంగా మానవత్వాన్ని మంటగలిపే విధంగా ఉందన్నారు.

## ఓయూ బస్తీల సమస్యలపై సీఎం రేవంత్ రెడ్డికి

## మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి విజ్ఞప్తి



సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 : గ్రేటర్ హైదరాబాద్ మాజీ డిప్యూటీ మేయర్ మోతే శ్రీలత శోభన్ రెడ్డి, టిటియూసి రాష్ట్ర అధ్యక్షులు మోతే శోభన్ రెడ్డి మంగళవారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డిను ఆయన అధికారిక నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా తార్నాక డివిజన్‌కు సంబంధించిన పలు ప్రజా సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ముఖ్యంగా ఉస్మానియా యూనివర్సిటీ పరిధిలోని పలు బస్తీల విలీన అంశం, అలాగే యూనివర్సిటీ పరిధిలో ఉన్న తొమ్మిది బస్తీలకు సంబంధించిన డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమస్యలపై సమగ్రంగా చర్చించారు. ఆయా సమస్యలకు శాశ్వత పరిష్కారం కల్పించేలా తగిన చర్యలు తీసుకోవాలని ముఖ్యమంత్రిని కోరారు.అదేవిధంగా తార్నాక డివిజన్‌లోని విజయ డైరీ క్వార్టర్స్ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల నిర్మాణానికి ప్రత్యేక స్థలాన్ని కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. ఈ ప్రాంతంలో ప్రభుత్వ పాఠశాల లేకపోవడంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటు న్నారని, పేద మరియు మధ్యతరగతి కుటుంబాల పిల్లలకు సమీపంలోనే మెరుగైన విద్యావకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని వివరించారు. వినతిపై స్పందించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డబుల్ బెడ్‌రూమ్ గృహాల సమస్యతో పాటు ప్రభుత్వ పాఠశాల ఏర్పాటు అంశంపై సంబంధిత అధికారులతో తక్షణమే సమీక్షించి అవసరమైన చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ప్రజల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని పేర్కొంటూ తార్నాక డివిజన్ అభివృద్ధికి అన్ని విధాలా సహకరిస్తామని స్పష్టం చేశారు.



## ఎర్రగుంటపల్లి లో ఉచిత నేత్ర వైద్య శిబిరం

డిండి (గుండ్లపల్లి) ఫిబ్రవరి 24 వార్త మిర్రర్::డిండి మండలం ఎర్రగుంటపల్లి గ్రామంలో గోలి బుచ్చిరెడ్డి డాక్టర్ శోభారాణి సహకారంతో వారి తల్లిదండ్రులైన గోరి నర్సింహారెడ్డి-కిష్టమ్మ లా జ్ఞాపకార్ధంగా గ్రామంలో శంకర్ నేత్రాలయ వారి ఆధ్వర్యంలో గ్రామంలో ఈ నెల 19వ తేదీన ఉచిత కంటి వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ మధ్య శిబిరాన్ని చుట్టుపక్కల గ్రామాల ప్రజలు సద్వినియోగం చేసుకుంటూ ఇప్పటివరకు 600 మందికి కంటి పరీక్షలు నిర్వహించి 140 మందికి కంటి ఆపరేషన్ చేసినట్టు నిర్వాహకులు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తల్లిదండ్రుల పేరు మీద గ్రామంలో పేద ప్రజల ఆరోగ్య పరిశీలన బట్టి ఇలాంటి కార్యక్రమాన్ని నిర్వహించడం గర్వకారణంగా ఉందని ఈ కార్యక్రమాన్ని చుట్టుపక్కల ప్రాంతాల వైరు కాకుండా సోదరా ప్రాంతాల నుండి కూడా వచ్చి కంటి ఆపరేషన్లు చేయించుకుంటున్నారని వారు తెలిపారు. ఈ శిబిరాన్ని ఈనెల 25వ తేదీ వరకు నిర్వహిస్తామని ఈ అవకాశాన్ని మరింతమంది సద్వినియోగం చేసుకోవాలంటే బుచ్చిరెడ్డి సోదరులు గోలి జనార్దన్ రెడ్డి గోలి రామిరెడ్డి హరీష్ రెడ్డిలు అన్నారు.




## ఇంటర్మీడియట్ పరీక్ష గదులలో సమస్యలపై వినతి పత్రం

దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్::::అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ దేవరకొండ శాఖ ఆధ్వర్యంలో మంగళవారం రోజున ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు విద్యార్థులు రాయగ పరీక్ష తరగతి గదులలో విద్యార్థులు ఎదుర్కొంటున్న సమస్యలపై దేవరకొండ ఆర్డిఓ గారికి వినతిపత్రం అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏబీవీపీ తెలంగాణ రాష్ట్ర హాస్టల్స్ కో కన్వీనర్ యలమల గోపీచంద్ మాట్లాడుతూ రేపు అనగా ఫిబ్రవరి 25 నుండి ఇంటర్మీడియట్ పరీక్షలు జరగనున్నాయి.దేవరకొండ నియోజకవర్గంలో ఇంటర్మీడియట్ పరీక్షలు రాయనున్న విద్యార్థులు పరీక్ష రాసే గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్స్ ,మంచినీటి వసతి లేక పరీక్ష గదులలో విద్యార్థులు ఇబ్బందులకు గురవుతూ పరీక్షలు రాస్తున్న పరిస్థితిని విద్యార్థులు ఎదుర్కొంటున్నారు. కావున దేవరకొండ నియోజకవర్గం లో ఇంటర్మీ డియట్ పరీక్షలు జరుగుతున్న పరీక్ష గదులలో విద్యుత్ లైట్లు, ఫ్యాన్ మరియు మంచినీటి వసతి కల్పించవలసిందిగా కోరుకుంటున్నాము అని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నగర జాయింట్ సెక్రెటరీ శివరామరాజు, యలమల హేమసుందర్ రాకేష్, సాయి , శివ, వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ...

**ప్రభుత్వ పాఠశాలల్లో ఎల్కేజీ, యూకేజీ ప్రారంభంతో గ్రామీణ విద్యార్థులకు మేలు**

**... జిల్లా విద్యాధికారి కె రాము...**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని ఆలూరు ప్రాథమిక పాఠశాలలో ప్రీ-ప్రైమరీ తరగతి విద్యార్థులకు జగిత్యాల జిల్లా విద్యాధికారి కె. రాము ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ చేసారు. మంగళవారం జగిత్యాల జిల్లా విద్యాధికారి పాఠశాలను సందర్శించారు. ఈ సందర్భంగా డి.ఈ.వో మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల్లో ప్రీ-ప్రైమరీ తరగతుల ప్రారంభంతో ప్రాథమిక విద్య మరింత బలోపేతం అవుతుందని, గ్రామీణ ప్రాంతాల్లోని చిన్నారులకు ఎల్కేజీ, యూకేజీ విద్యను ప్రభుత్వ పాఠశాలల్లోనే అందుబాటులోకి తీసుకురావడం ద్వారా సమాన విద్యా అవకాశాలు కల్పించబడుతున్నాయని ఈ దిశగా రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతతో, సమగ్ర ప్రణాళికలతో పనిచేస్తోందని వివరించారు. ప్రీ-ప్రైమరీ విద్యార్థులకు చిన్ననాటి నుంచే నాణ్యమైన విద్య అందించేందుకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన ఉపాధ్యాయులు, విద్యా సామగ్రి అందుబాటులో ఉంచుతున్నట్లు తెలిపారు. ఏకరూప దుస్తులు, షూస్, స్టేషనరీ పంపిణీ ద్వారా విద్యార్థుల్లో పాఠశాల పట్ల ఆసక్తి పెంపొందించడంతో పాటు తల్లిదండ్రులపై ఆర్థిక భారం తగ్గించడమే ప్రభుత్వ లక్ష్యమని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎ.ఎమ్.ఓ చంద్రశేఖర్ రెడ్డి, మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, సర్పంచ్ నల్లాల స్వామిరెడ్డి, ఎపిపిసి చైర్మన్ చిలుక విజయ, ఉపసర్పంచ్ చల్ల



మహేష్ రెడ్డి, విడిసి చైర్మన్ చిలుక సంజీవ్, కార్యదర్శి నల్లాల శేఖర్, మాజీ సర్పంచ్ మెక్కొండ రాంరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు అక్కినపెల్లి సతీష్, ఉపాధ్యాయులు కొంగరి సాయికృష్ణ, నాగిరెడ్డి రమేష్ రెడ్డి, పసుల సునీత, తల్లిదండ్రులు, గ్రామస్థులు, విద్యార్థిని విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాధికారంతోనే యాదవ--బి.సిల సమస్యల పరిష్కారం

**యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి...**

**రాష్ట్ర శాఖ అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్...**

**దక్షిణ భారత యాదవ ప్లీనరీకి భారీ ప్లీనరీ పోస్టర్ ఆవిష్కరణ**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో దక్షిణ భారత యాదవ ప్లీనరీ పోస్టర్‌ను యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర శాఖ అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యాదవులు, బి.సిలు రాజకీయంగా చైతన్యవంతులు కావడం ద్వారానే తమ సమస్యలకు శాశ్వత పరిష్కారం సాధ్యమవుతుందని స్పష్టం చేశారు. రాజ్యాధికారంలో భాగస్వామ్యం లేకుండా సామాజిక న్యాయం సాధ్యం కాదని పేర్కొన్నారు. హైదరాబాద్‌లోని తెలుగు విశ్వవిద్యాలయంలో ఈనెల 28న జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో జాతీయ అధ్యక్షులు మేకల రాములు యాదవ్ నాయకత్వంలో నిర్వహించనున్న దక్షిణ భారత యాదవ ప్లీనరీని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్రం నలుమూలల నుంచి వేలాదిగా తరలివచ్చి యాదవుల ఐక్యతను చాటాలని కోరారు. తెలంగాణలో సుమారు 18 శాతం జనాభా కలిగిన యాదవులకు మంత్రి పదవి ఇవ్వాలని, కేంద్ర--రాష్ట్ర ప్రభుత్వాలు జనాభా ప్రాతిపదికన చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో ప్రత్యేక యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి సంవత్సరానికి రూ.500 కోట్లు కేటాయించాలని, 50 సంవత్సరాలు దాటిన గొర్రెలు, మేకలు, పశువుల కాపరులకు నెలకు రూ.5 వేల పెన్షన్ ఇవ్వాలని కోరారు. కార్పొరేట్ స్థాయి పదవుల్లో



కూడా యాదవులకు సముచిత ప్రాతినిధ్యం కల్పించాలని అన్నారు. యాదవులు, బి.సిలు విద్యారంగంలో ముందుకు రావాలని, ఉన్నత చదువులు, పోటీ పరీక్షల్లో రిజర్వేషన్లను సమర్థంగా వినియోగించుకోవాలని సూచించారు. రాజకీయ చైతన్యం, చదువు, ఐక్యతతోనే ఆత్మగౌరవం నిలుస్తుందని, ఉద్యమాల ద్వారానే హక్కులు సాధ్యమవుతాయని స్పష్టం చేశారు. అనంతరం యాదవ హక్కుల పోరాట సమితి ఉద్యోగుల సంఘం రాష్ట్ర శాఖ అధ్యక్షులు వేల్పుల స్వామి యాదవ్, జిల్లా శాఖ అధ్యక్షులు బల్కం మల్లేష్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి లాల్ చావ్ల రాజన్న యాదవ్ తదితరులు రాష్ట్ర అధ్యక్షులు కొక్కు దేవేందర్ యాదవ్‌ను శాలువాతో ఘనంగా సత్కరించి భగవద్గీతను ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో కాశవేని రమేష్ యాదవ్, గోనె విష్ణు యాదవ్, కాశవేని రాజేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, మొండయ్య యాదవ్, మల్లయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ ఘటనపై విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం

...చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డిని తక్షణమే సస్పెండ్ చేయాలి -- మందకృష్ణ మాదిగ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 కర్ల రాజేష్ ఘటనపై "పోలీసుల అబద్ధాలు -- ఎమ్మార్పీఎస్ నిజాలు" అనే అంశంతో ఉస్మానియా యూనివర్సిటీలోని డిస్టెన్స్ ఎడ్యుకేషన్ సెమినార్ హాల్లో ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో అఖిలపక్ష విద్యార్థి సంఘాల రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు సందే కార్తీక్ మాదిగ అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా మందకృష్ణ మాదిగ పాల్గొన్నారు. ఈ సందర్భంగా మందకృష్ణ మాదిగ మాట్లాడుతూ కర్ల రాజేష్ మృతికి చిలుకూరు ఎస్సై సురేష్ రెడ్డి బాధ్యుడని ఆరోపించారు. ఆయనను తక్షణమే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. సురేష్ రెడ్డిని సస్పెండ్ కాకుండా కాపాడుతున్నది మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అని ఆరోపిస్తూ, ఆయనను మంత్రివర్గం నుండి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు.గత 98 రోజులుగా దశలవారీగా ఎమ్మార్పీఎస్ ఆధారాలను సేకరించి సమాజం ముందు ఉంచుతున్నట్లు తెలిపారు. పోలీసు ఉన్నతాధికారులు, మానవ హక్కుల కమిషన్, ఎస్సీ కమిషన్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లి, నిందితులపై చర్యలు తీసుకునేలా మరియు రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేలా నిరంతరంగా ఉద్యమిస్తున్నామని పేర్కొన్నారు. కర్ల రాజేష్ ఘటనపై అధికార, ప్రతిపక్ష పార్టీలతో పాటు వివిధ రాజకీయ పార్టీలు, సంఘాలు నిర్లక్ష్య ధోరణి అవలంబించాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్యార్థి సంఘాల నేతలకు పిలుపునిస్తూ, ఘటనపై నిజనిర్ధారణ కోసం కోదాడకు వెళ్లి రాజేష్ కుటుంబంతో మాట్లాడాలని సూచించారు.ఉద్యమాల పుట్టినిల్లు అయిన ఉస్మానియాను కేంద్రంగా చేసుకుని అన్ని విద్యార్థి సంఘాలు కలిసి మహాధర్న నిర్వహించాలని, అలాగే హైదరాబాద్‌లో డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం నుండి



డాక్టర్ బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వరకు మహా ప్రదర్శన చేపట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా దోషులకు కఠిన శిక్షలు పడేలా పోరాడాలని అన్నారు.ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షులు డా. గోవిందు నరేష్ మాదిగ, ఎంఎస్ఎఫ్ జాతీయ అధ్యక్షులు డాక్టర్ సోమశేఖర్ మాదిగ, రాష్ట్ర అధికార ప్రతినిధి కొమ్ము శేఖర్ మాదిగ, పీడీఎస్‌యూ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నాగరాజు, పీడీఎస్‌యూ (జార్జిరెడ్డి) నాయకులు, ఏఐఎస్ఎఫ్ ఓయూ అధ్యక్షులు ఉదయ్ కుమార్, డీబీఎస్ఏ జంగిలి దర్శన్, ఓయూ జేఏసీ నాయకులు, టీఆర్ఎస్వీ రాష్ట్ర కార్యదర్శి నాగారం ప్రశాంత్, టీఎస్-ఎస్ఏ నాయకులు, బీసీఎస్ఎఫ్, టీఎస్‌యూ, స్వేరో స్టూడెంట్స్ యూనియన్, విద్యార్థి జన సమితి తదితర వామపక్ష, దళిత, బహుజన, తెలంగాణ రాష్ట్ర స్థాయి విద్యార్థి సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో హాల్ టికెట్లు ఆపొద్దు

**ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలను పకడ్బందీగా నిర్వహించాలి**

**సెల్ఫ్ సెంటర్ల పట్ల విద్యాశాఖ అధికారులు అప్రమత్తంగా ఉండాలి**

**ఏఐఎస్ఎఫ్ అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు**

దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్:::ప్రైవేట్ కళాశాల యాజమాన్యాలు ఫీజుల పేరుతో హాల్ టికెట్లు ఆపొద్దు అని,ఇంటర్మీడియట్ వార్షిక పరీక్షలు పకడ్బందీగా నిర్వ హించాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజ నేయులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.....ఫీజులు కట్టలేదనే సాకుతో విద్యార్థులను మానసిక ఆందోళనకు గురిచేస్తూ, హాల్ టికెట్లు ఇవ్వకుండా ఇబ్బంది పెట్టడం సరికాదన్నారు. పరీక్షల సమయంలో విద్యార్థులపై ఒత్తిడి పెంచడంతో వారి భవిష్యత్ దెబ్బతింటుంన్నారు. ఇంటర్ బోర్డు, విద్యాశాఖ అధికారులు తక్షణమే స్పందించి అన్ని ప్రైవేట్ కాలేజీలను తనిఖీ చేయాలనీ విద్యార్థుల నుండి ఫిర్యాదులు రాకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి కోరారు.యాజమా న్యాలు తమ పద్ధతి మార్చు కోకపోతే, కాలేజీలను ముట్టడి స్తామని హెచ్చరిం చారు.పరీక్ష కేంద్రాల వద్ద ప్రతిష్ట బందోబస్తు ఏర్పాటు చేసే సమర్థవంతంగా పరీక్షలు నిర్వహించేందుకు తగు చర్యలు తీసుకోవాలని అన్నారుఈనెల25 వ తేదీ నుండి మార్చి 13 తేదీ వరకు జరుగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలను సమర్థవంతంగా నిర్వహించేందుకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఇంటర్ పరీక్షలలో మొదటి, రెండవ సంవత్సరాలకు సంబంధించి సు మారు వేలాదిమంది విద్యార్థులు హాజరవుతున్నారని, పరీక్ష కేంద్రాలలో మాస్ కాపీయింగ్ జరగ కుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలన్నారు . సమస్యాత్మక ప్రాంతాలలో ఉన్న పరీక్షా కేంద్రాల వద్ద ప్రత్యేక నిఘా ను ఏర్పాటు చేయాలి అన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యా ర్థినీ, విద్యార్థుల సంఖ్యకు అనుగుణంగా ఆర్.టి.సి బస్సులు ఏర్పాటు చేయాలన్నారు. పరీక్ష కేంద్రాల వద్ద ఏవిధమైన అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వంనిదే అన్నారు.ఒక్కొక్క పరీక్ష కేంద్రాల వద్ద ఏఎన్ఎం లును



పరీక్ష హాల్ ,వద్ద మంచినీటి సౌకర్యం ఓ ఆర్ ఎస్ ప్యాకెట్లు మరియు మరుగుదొడ్లు మూత్రశాలలు మౌలిక సదు పాయాలు కల్పించాలన్నారు. పరీక్షా కేంద్రాలకు హాజరయ్యే విద్యార్థినీ, విద్యార్థులకు ప్రశాంతవాతావరణంలో పరీక్షలు రాసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను కోరారు.

## ఆకాల వర్షాల వల్ల మామిడి తోటలో తగిన జాగ్రత్త లు తీసుకోవాలి

**జగిత్యాల జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాం ప్రసాద్**

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలాలలోని అల్లీపూర్, ఇటిక్యాల గ్రామాలలో మామిడి తోటల ను బుధవారం రోజున జిల్లా ఉద్యాన అధికారి గడ్డం శ్యాం ప్రసాద్ పరిశీలించారు. నిన్న సాయంత్రం కురిసిన అకాల వర్షానికి పూత దశలో ఉన్న మామిడి తోటలు నష్టం చెందవని అదేవిధంగా, జొన్న గింజ సైజు నుంచి బటాని గింజ సైజు వచ్చేవరకు మామిడి లో ఎలాంటి నష్టం జరగదని తెలిపారు. నిన్న కురిసిన వర్షానికి గాలిలో తేమశాతం పెరుగుతుంది. కావున తామర పురుగు,తెల్ల దోమ, తేనె మంచు పురుగు ఆశించే అవకాశం ఉన్నందున ముందస్తు చర్యలు పాటించవలసిందిగా తెలిపారు. 1) థియామెథోక్సామ్ 1గ్రా లీటర్ వాటర్, సాఫ్ 3 గ్రాములు లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలి. లేదా 2) పిప్రోనిల్ ంఇమిడాక్లరోప్రిడ్ 0.4ఎంల్ / హెక్సాకోనజోల్ 2ఎంల్ / లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలి. (లేదా) 3) బైఫెంత్రిన్ 2ఎం ఎల్ / లీటర్, ఆంట్రాకోల్ 2గ్రా /లీటర్ నీటికి కలిపి స్ప్రే చేయాలి. (లేదా ) 4) సొలొమోను 0.4 ఎం.ఎల్ / లీటర్ ప్రొపికోనజోల్ 1ఎం.ఎల్/ లీటర్



వాటర్ కి కలిపి స్ప్రే చేసుకోవాలి. అదేవిధంగా 12:32:16 మిశ్రమ ఎరువు ను 500 గ్రా చొప్పున ఒక్క చెట్టుకి మొదలు దగ్గర కాకుండా మొదలు నుండి దూరంగా వేసుకోవాలి. మరియు 12 : 61:0 చెట్టు వయస్సు ను బట్టి ఎరువు వేయాలి. పైన తెలిపిన ఎరువులను బుధవారం నుండి వేసుకోవాలి. ఇలా ఎరువులను వేసినట్లు అయితే అధిక దిగుబడి పొందవచ్చు అని మామిడి రైతులకు తెలిపారు.

# దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లకు సన్మానం

**శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి గీతా మందిర్ దేవాలయ కమిటీ ఆధ్వర్యంలో ఘన సన్మానం**





దేవరకొండ ఫిబ్రవరి 24 వార్త మిర్రర్:::దేవరకొండ పట్టణ నూతనంగా ఎన్నికైన చైర్ పర్సన్ వైస్ చైర్ పర్సన్ కౌన్సిలర్లను శ్రీశ్రీశ్రీ భ్రమరాంబ మల్లికార్జున స్వామి దేవాలయం గీతా మందిర్ ఆధ్వర్యంలో మంగళవారం ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ మాట్లాడుతూ దేవరకొండ పట్టణాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి పరచాలని ఆలయ కమిటీ అధ్యక్షులు పానుగంటి మల్లయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు. సన్మాన గ్రహీతలు దేవరకొండ మున్సిపల్ చైర్ పర్సన్ పున్న శైలజ వెంకటేశ్వర్లు, ఒకటో వార్డు కౌన్సిలర్ గుండాల పద్మ అంజయ్య, ముత్యాల చంద్రకళ, రవికుమార్, గాజుల సావిత్రి మురళి, నేనావత్ శ్రీ కన్య సేవ్య నాయక్, కేతావత్ అజయ్ చంద్ర, హనుమంతు సాయి చంద్ర గౌడ్, అంకులమ్మ యాదయ్య, గుద్దేటి మాధవి సత్యం, అంకురి సుమలత రాజేష్, పొట్ట మధు, పులిజాల భవాని జానీ, కేతావత్ రూప్లనాయక్, ట్రస్టు దేవాలయ కమిటీ గౌరవ అధ్యక్షులు బిక్కు మల్ల బాల నరసింహ, అధ్యక్షులు పానుగంటి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి శీల వెంకన్న, కోశాధికారి సముద్రాల నరహరి, సభ్యులు నీల పాండరయ్య, మోహనయ్య, దొడ్డి అశోక్ ,దొడ్డి సుధాకర్ ,వాస వెంకటేశ్వర్లు ,బిక్కుమాల్ల లక్ష్మీనారాయణ, సముద్రాల కృష్ణయ్య ,మోర భిష్మాచారి ,మీనాక్షి చంద్రమౌళి ,బెజవాడ నరేందర్, గోవిందు శైలజ ,గందేమురలీ, కర్నాటి పురుషోత్తం ,హనుమంతు వెంకటేష్ గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

# ప్రకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

**... ఎకరా 20 వేలు నష్టపరిహారం అందించాలి**

**...బడ్జెట్ సమావేశంలో పంట నష్టం,రైతు భరోసా పై నిర్ణయం తీసుకోవాలి**

**...ఫిబ్రవరి చివర్లో రైతు భరోసా అందించాలి**

**... మాజీ మంత్రి జీవన్ రెడ్డి**





వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

ఆరుకాలం కష్టపడి పండించిన పంట కోతకు వచ్చే దశలో పకృతి వైపరీత్యంతో అకాల వర్షం, ఈదురు గాలులతో పంట నష్టపోయిన మొక్కజొన్న, మామిడి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని మాజీ మంత్రి జీవన్ రెడ్డి అన్నారు. సోమవారం రాత్రి ఈదురు గాలులు, అకాల వర్షంతో నేలకొరిగిన మొక్కజొన్న, మామిడి పంటలను జగిత్యాల జిల్లా రాయికల్ మండలంలోని రామజిపేట్ గ్రామంలో మంగళవారం క్షేత్రస్థాయిలో రైతులతో కలిసి పరిశీలించారు. కలెక్టర్, వ్యవసాయ అధికారులు పంట నష్టాన్ని అంచనా వేసి ప్రభుత్వానికి నివేదిక అందించాలన్నారు. అనంతరం రాయికల్ పట్టణంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో మాజీ మంత్రి మాట్లాడుతూ పంట నష్ట భీమ పథకం అమలు లేనందున పకృతి వైపరీత్యంతో పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు 20 వేలు నష్టపరిహారాన్ని అందించి ఆదుకోవాలని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు రాజకీయ అంశం మాత్రమేనని తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి మేలు కలిగే రైతు భరోసా నిధులు ఫిబ్రవరి చివర్లో విడుదల చేసి రైతులకు అండగా నిలవాలని సూచించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతు బిడ్డ కాబట్టి రైతుల పక్షాణ దృష్టి సాధించి దేశానికి అన్నం పెట్టే రైతాంగాన్ని ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు గోపి రాజారెడ్డి, కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్, నాయకులు తంగేళ్ల రమేష్, ఎద్దండి భూమారెడ్డి, కొయ్యేడి మహిపాల్, దాసరి గంగాధర్, కడకుంట్ల నరేష్, మున్ను, ఎద్దండి లింగారెడ్డి, బాపురపు నర్సయ్య, కొమ్ముల ఆదిరెడ్డి, బత్తిని భూమయ్య, షాకీర్, మంద రమేష్, నాగరాజు, రాజీవ్, శివ, రాజారెడ్డి, హరీష్, సుదీర్, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసింది

**- జిల్లా మాజీ తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్**



వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

జగిత్యాల జిల్లా రాయికల్ మండలం రామోజీపేట గ్రామంలో నిన్న కురిసిన వర్షాలకు నష్టపోయిన మొక్కజొన్న పంట, మామిడి తోటలను రైతులు, బి ఆర్ ఎస్ నాయకులతో కలిసి పరిశీలించిన జిల్లా తొలి జడ్పీ చైర్పర్సన్ దావ వసంత సురేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఆరుగాలం కష్టపడి పండించిన పంట చేతికి వచ్చే సమయానికి అకాల వర్షాలతో మొక్కజొన్న, మామిడి తోట పంటలకు నష్టం వచ్చిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తో పాటు ప్రకృతి కూడా రైతులపై కన్నెర్ర చేసిందని రైతులకు సరైన సమయానికి రైతుబంధు నీరు 24 గంటల కరెంటు ఇవ్వడంలో ప్రభుత్వం విఫలమైందని అన్నారు. రైతు ద్రోహి ప్రభుత్వం గా చరిత్రలో కాంగ్రెస్ ప్రభుత్వం మిగిలిపోతుందని అన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వలు వెంటనే స్పందించి పంట నష్టాన్ని అంచనా వేసి కాంగ్రెస్ ప్రభుత్వం మేనిఫెస్టో ప్రకారం పంట నష్ట పరిహారాన్ని రైతులకు వెంటనే అందజేయాలని రైతుల పక్షాన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బర్కం మల్లేష్ ,కో ఆర్డినేటర్ తురగ శ్రీధర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి రత్నాకర్ రావు,మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఉదయ శ్రీ,మాజీ వైస్ ఎంపీపీ మహేశ్వర్ రావు, నాయకులు రమాపతి రావు ,రాజేందర్ గౌడ్, ప్రశాంత్ రావు, కన్నక మహేందర్, సత్యం గౌడ్,సంతోష్ రావు, గంగారం, లక్ష్మణ్, రాంరెడ్డి, రైతులు గడ్డం మల్లారెడ్డి, నరేష్, బి ఆర్ ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# దిగి వస్తున్న బంగారం, వెండి ధరలు.. హైదరాబాద్‌లో ఎంతంటే..



+శీశ్రీౖ౧ాతీఱఎవ ఎశీఋఎ: దేశీయంగా బంగారం, వెండి ధరలు ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. గ్లోబల్ మార్కెట్లో ధరలు పెరిగితే ఇక్కడ కూడా పెరుగుతాయి. అక్కడ తగ్గితే దేశీయంగా కూడా తగ్గుదల కనిపిస్తుంది. భారతదేశం బంగారం అవసరాల్లో ఎక్కువ భాగాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుంది. అందువల్ల డాలర్ మారకపు విలువ పెరగడం లేదా తగ్గడం కూడా పుత్తడి ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది.తెలుగు రాష్ట్రాల్లో బంగారం, వెండి ధరల్లో మార్పులు చోటు చేసుకుంటున్నాయి. అంతర్జాతీయ మార్కెట్ ధోరణులు, డాలర్ మారకపు విలువ ప్రభావంతో దేశీయ ధరలు హెచ్చుతగ్గులు కొనసాగుతున్నాయి. గుడ్‌రిటర్న్ వెబ్ సైట్ ప్రకారం..తాజా ఫిబ్రవరి 25వ తేదీన హైదరాబాద్‌లో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,61,790 వద్ద ఉండగా, అదే 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,310 వద్ద కొనసాగుతోంది. ఇవే ధరలు ఏపీలోనూ కొనసాగుతున్నాయి.ఇక ఆభరణాల తయారీలో విస్తృతంగా ఉపయోగించే 18 క్యారెట్ల బంగారం ధర రూ. 1,21,350 వద్ద ట్రేడవుతున్నాయి. ఇక వెండి ధర విషయనికొస్తే ఒక రోజు తగ్గితే మరో రోజు ఎగబాకుతోంది. కిలో వెండి ధర రూ. 2,84,900 వద్ద ట్రేడవుతోంది.ఇక దేశంలోని ప్రధాన నగరాల్లో ధరలను పరిశీలిస్తే..దేశ రాజధాని ఢిల్లీలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,61,940 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,460 వద్ద ట్రేడవుతోంది. ఇక ముంబైలో 24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ.1,61,790 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,310 వద్ద ట్రేడవుతోంది. అలాగే చెన్నైలో 10 గ్రాముల బంగారం ధర రూ.1,62,450 ఉండగా, 22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,910 వద్ద ట్రేడవుతోంది.దేశీయంగా బంగారం, వెండి ధరలు ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. గ్లోబల్ మార్కెట్లో ధరలు పెరిగితే ఇక్కడ కూడా పెరుగుతాయి. అక్కడ తగ్గితే దేశీయంగా కూడా తగ్గుదల కనిపిస్తుంది. భారతదేశం బంగారం అవసరాల్లో ఎక్కువ భాగాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుంది. అందువల్ల డాలర్ మారకపు విలువ పెరగడం లేదా తగ్గడం కూడా పుత్తడి ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అయితే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రతి రోజు ఉదయం 10-11 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంది.అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 5,119 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం ధర తగ్గడానికి ప్రధానంగా బంగారం మార్కెట్లో ప్రాఫిట్ బుకింగ్ ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడును లాభాల రూపంలో వెనక్కి తీసుకోవడంతో బంగారం ధరలు తగ్గాయి దీనికి తోడు అమెరికన్ డాలర్ పడటం కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మరోవైపు యూఎస్ టారిఫ్ విధానాలపై అనిశ్చితి ఏర్పడింది. ఇది కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు ఇన్వెస్టర్లు వెనక్కు తగ్గుతున్నారు. దీంతో పసిడి ధరలు తగ్గడం గమనించవచ్చు.22 క్యారెట్ల 10 గ్రాముల ధర రూ.1,48,910 వద్ద ట్రేడవుతోంది.దేశీయంగా బంగారం, వెండి ధరలు ముఖ్యంగా అంతర్జాతీయ మార్కెట్లపై ఆధారపడి ఉంటాయి. గ్లోబల్ మార్కెట్లో ధరలు పెరిగితే ఇక్కడ కూడా పెరుగుతాయి. అక్కడ తగ్గితే దేశీయంగా కూడా తగ్గుదల కనిపిస్తుంది. భారతదేశం బంగారం అవసరాల్లో ఎక్కువ భాగాన్ని దిగుమతుల ద్వారానే తీర్చుకుంటుంది. అందువల్ల డాలర్ మారకపు విలువ పెరగడం లేదా తగ్గడం కూడా పుత్తడి ధరలపై ప్రత్యక్ష ప్రభావం చూపుతుంది. అయితే ఈ ధరలు ఉదయం 6 గంటలకు నమోదైనవి మాత్రమే. రోజులో పెరగవచ్చు.. తగ్గవచ్చు.. లేదా స్థిరంగా కొనసాగవచ్చు. ప్రతి రోజు ఉదయం 10-11 గంటల సమయంలో బంగారం ధరలు అప్‌డేట్ అవుతుంది.అంతర్జాతీయ మార్కెట్లో స్పాట్ గోల్డ్ ఔన్స్‌కు 5,119 డాలర్ల వద్ద ట్రేడ్ అవుతోంది. బంగారం ధర తగ్గడానికి ప్రధానంగా బంగారం మార్కెట్లో ప్రాఫిట్ బుకింగ్ ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఇన్వెస్టర్లు తమ పెట్టుబడును లాభాల రూపంలో వెనక్కి తీసుకోవడంతో బంగారం ధరలు తగ్గాయి దీనికి తోడు అమెరికన్ డాలర్ పడటం కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. మరోవైపు యూఎస్ టారిఫ్ విధానాలపై అనిశ్చితి ఏర్పడింది. ఇది కూడా ఒక ప్రధాన కారణంగా చెప్పవచ్చు. ఈ నేపథ్యంలో బంగారంలో పెట్టుబడి పెట్టేందుకు ఇన్వెస్టర్లు వెనక్కు తగ్గుతున్నారు. దీంతో పసిడి ధరలు తగ్గడం గమనించవచ్చు.



## డిపో మేనేజర్ కి వినతిపత్రం

## ఎస్ఎఫ్ఐ అధ్యక్షులు దాసరి ప్రకాష్

వార్త మిర్రర్ చౌటుప్పల్ ప్రతినిధి ఫిబ్రవరి 24

భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కమిటీ ఆధ్వర్యంలో డిపో మేనేజర్ కి వినతిపత్రం అందజేయడం జరిగింది ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షులు దాసరి ప్రకాష్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి జరుగుతున్న ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షల సందర్భంగా విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా కేంద్రాలకు సమయానుగుణంగా బస్సులు గ్రామాల నుండి పట్టణాల వరకు నడపాలన్నారు. కనీసం కొన్ని గ్రామాలకు బస్సు సౌకర్యం ఉన్న రానట్టి పరిస్థితి ఉన్నది ప్రభుత్వం వెంటనే ఇది సరి చేయాలన్నారు పరీక్షలను దృష్టిలో ఉంచుకొని విద్యార్థులు ఇబ్బందులు పడకుండా పరీక్షలు అయిపోయేంతవరకు అన్ని గ్రామాలకు పరీక్షల సమయానుకూలంగా మరిన్ని బస్సులు నడపాలని అదేవిధంగా రోడ్లపై ఎక్స్ప్రెస్ ఆర్డినరీ బస్సులు కూడా ఆపాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మండల ఉపాధ్యక్షులు శ్రావణ్ నాయకులు మల్లేష్ పాల్గొన్నారు...

## సంతోష మెడికల్, జనరల్ స్టోర్స్ ను

## ప్రారంభించిన సర్పంచ్ చిలకరాజు చందన రాజు




సంస్థాన్ నారాయణపూర్ ఫిబ్రవరి 24( వార్త మిర్రర్ ):

యాదాద్రి భువనగిరి జిల్లా నారాయణపురం మండలం సర్వేల్ గ్రామానికి చెందిన చిలకరాజు లింగస్వామి, సంతోష నూతనంగా ఏర్పాటు చేసుకున్న సంతోష మెడికల్, జనరల్ స్టోర్స్ ప్రారంభానికి ముఖ్యఅతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ చిలక రాజు చందన రాజు వారి చేతుల మీదుగా రిబ్బన్ కట్ చేసి ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ దేవాలయ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డి, పగిళ్ల యాదయ్య, గాదరి శంకరయ్య, కట్కూరి వెంకటేష్ గౌడ్, 2వ వార్డ్ మెంబర్ రామకృష్ణ, సుక్క సందీప్, జమాల్, బోయ మల్లయ్య తదితరులు గ్రామ ప్రజలు ,పెద్దలు పాల్గొన్నారు.



## ఆలుగడ్డ బావి కూడలిలో

## ‘అరైవ్--అలైవ్’ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమం

**హెల్మెట్, సీటుబెల్ట్ వినియోగంపై ప్రత్యేక దృష్టి**

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24 : నగరంలోని ఆలుగడ్డ బావి రహదారి కూడలి వద్ద ‘అరైవ్--అలైవ్’ ట్రాఫిక్ అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో నిర్వహించారు. రోడ్డు భద్రతపై ప్రజల్లో చైతన్యం కల్పించడమే లక్ష్యంగా ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా టూ వీలర్‌పై ప్రయాణించే రైడర్‌తో పాటు పిలియన్ రైడర్ కూడా తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని సూచించారు. వాహనదారులు ఓవర్‌టేక్ చేసే సమయంలో కుడివైపు నుంచే చేయాలని, కారులో ప్రయాణించే వారందరూ సీటుబెల్ట్ ధరించాలన్నారు. అలాగే నెమ్మదిగా ప్రయాణించే వాహనాలు ఎల్లప్పుడూ రోడ్డుకు ఎడమవైపునే నడపాలని వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ. శ్రీనివాస్, సికింద్రాబాద్ ట్రాఫిక్ ఏసీపీ, బి. జగన్ రెడ్డి , ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, చిక్కలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్, అలాగే శ్రీధర్, ఎస్.ఐ., చిలకలగూడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ సిబ్బందితో కలిసి పాల్గొన్నారు. ప్రైవేట్ వాహన డ్రైవర్లు, ఆటో డ్రైవర్లు సహా సుమారు 50 మందికి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించారు. ట్రాఫిక్ భద్రతకు సంబంధించిన పలు అంశాలపై చర్చలు నిర్వహించారు. ప్రజల్లో ట్రాఫిక్ నియమాల పట్ల అవగాహన పెంచడం, సురక్షిత రవాణా పద్ధతులను ప్రోత్సహించడం ఈ కార్యక్రమం ముఖ్య ఉద్దేశమని పోలీసులు తెలిపారు.




## మణికేశ్వరి నగర్ బస్ స్టాప్ వద్ద

## ‘అరైవ్ అలైవ్’ రహదారి భద్రత అవగాహన కార్యక్రమం

సికింద్రాబాద్, వార్త మిర్రర్ ఫిబ్రవరి 24: మణికేశ్వరి నగర్ బస్ స్టాప్ వద్ద ‘అరైవ్ అలైవ్’ రహదారి భద్రత అవగాహన కార్యక్రమాన్ని ట్రాఫిక్ పోలీసులు నిర్వహించారు. ప్రయాణికులు మరియు వాహనదారుల్లో ట్రాఫిక్ నియమాలపై చైతన్యం కల్పించేందుకు ఈ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా టూ వీలర్ ప్రయాణికులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలనీ, కారులో ప్రయాణించే వారు సీటుబెల్ట్ వినియోగించాలనీ సూచించారు. మద్యం సేవించి వాహనం నడపడం ప్రమాదకరమని హెచ్చరించారు. అలాగే వాహనాలను ఎడమవైపు నుంచి ఓవర్‌టేక్ చేయరాదని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమాన్ని కె. సత్యనారాయణ ఎస్‌హెచ్ఓ, ట్రాఫిక్ ఓయూ పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రహదారి భద్రతపై ప్రజల్లో అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను కొనసాగిస్తామని పోలీసులు తెలిపారు.